**విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ నిర్ణయము కొరకు ది.17-12-2019న మంగళవారం సాయంత్రం గం.04-30ని.లకు ప్రత్యేక అధికారి గారి ముందుంచబడిన అంశములు**

1/74- పట్టణ ప్రణాళికా విభాగము నందు వన్ టౌన్ మరియు టు టౌన్ ఏరియాలకు రెండు ఎన్ క్రోచ్ మెంట్ వ్యాన్లపై 30 మంది కాంట్రాక్టు సిబ్బందిని నియమించు విషయములో అంచనా మొత్తము రూ.48,60,900/-లను స్థాయీ సంఘము వారి తీర్మానము నెం.625, తేది.19-2-19 నందు మంజూరు చేసినారు. ఇంజనీరింగ్ విభాగము వారి ద్వారా ఈ ప్రొక్యూర్ మెంట్ పద్ధతిపై టెండర్లు పిలిచి వర్క్ ఆర్డర్ ను M/s.Gurkhas Security Services, Vijayawada మరియు M/s.Raghava Raju Security Services Pvt.Ltd., Vijayawada వారికి ఇచ్చి యున్నారు.

మరియు విజయవాడ నగర అభివృద్ధిలో భాగంగా రోడ్డు విస్తరణ, అనధికార నిర్మాణముల తొలగింపు మరియు అనధికార పోస్టర్లు, బ్యానర్లు తొలగింపు మొదలగు పట్టణ ప్రణాళికా విభాగము సంబంధిత పనులు నిర్వర్తించుటకు గాను 30 మంది కాంట్రాక్టు సిబ్బంది కావలసియున్నది.

ఇందుపై తెలియచేయునది పట్టణ ప్రణాళికా శాఖ లోని ఆక్రమణలు తొలగించు రెండు వాహనాల పైన కాంట్రాక్టు పద్ధతిపై పని చేయుచున్న మొత్తము 30 మందికి సంవత్సరమునకు మొత్తము రూ.36,60,000/- విజయవాడ నగరపాలక సంస్థకు వ్యయం అగుచున్నది. అయితే సదరు ఆక్రమణల వాహనాల ద్వారా నగరములోని ఆక్రమణదారుల నుండి జరిమానా కౌన్సిల్ తీర్మానము ప్రకారము వసూలు చేయవలసియున్నది. ఆక్రమణదారుల నుండి జరిమానా వసూలు పెంచుటకు, ఆక్రమణల నిర్మూలన వాహనాలలో పని చేయుచున్న కాంట్రాక్టు సిబ్బందిని పూర్తి స్థాయిలో వినియోగించుకొనుటకు గాను ఇప్పటి నుండి నగరములోని ఆక్రమణదారుల నుండి వసూలు చేయబడిన జరిమానా నుండి 50 శాతము విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి కాంట్రాక్టు సిబ్బంది వేతనాలు చెల్లించుటకు ప్రతిపాదించడమైనది.

కావున పట్టణ ప్రణాళికా శాఖలో ఆక్రమణదారుల నుండి వసూలు చేసిన జరిమానా నగదు నుండి 50 శాతము మిగిలిన 50 విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ ఫండ్స్ నుండి చెల్లించుటకు గాను కౌన్సిల్ వారి ఆమోదము కోరుచూ ఉంచిన ఆఫీసు నోటు చదవటమైనది.

(Rc.G4-104325/19)

2/75- అధ్యక్షులు, విజయవాడ వాల్మీకి (బోయ) సేవా సంఘం వారు ది.13-10-2019న జిల్లా కలెక్టర్, కృష్ణా వారికి సమర్పించిన దరఖాస్తులో తమ ది.13-10-2019న వాల్మీకి జయంతి సందర్భంగా కలెక్టర్ గారి బంగాళాలో జరిగిన కార్యక్రమములో తాము ఈ క్రింది అంశాలను ఆమోదించవలసినదిగా కోరి ఉన్నట్లు తెలిపియున్నారు.

1) పైపుల రోడ్డులో వున్న వాంబే కాలనీకి అంబేద్కర్ కాలనీగా నామకరణం చేయుట.
2) పాల ఫ్యాక్టరీ వద్ద సంఘం ఏర్పాటు చేసిన మహర్షి వాల్మీకి విగ్రహం ఏరియాకు వాల్మీకి / రోడ్డుగా నామకరణం చేయుట.
3) చిట్టినగర్ సెంటర్ లో మహర్షి వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు అనుమతి గురించి.

ఇందుపై తెలియచేయునది సింగ్ నగర్ పైపుల రోడ్డులో వున్న వామ్బాయ్ కాలనీ చాలా కాలం క్రిందట వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజన పథకం క్రింద గౌరవ Ex. ప్రధాన మంత్రి గారు మంజూరు చేయబడిన స్కీము క్రింద నిర్మించబడినది. సదరు కాలనీ వాంబే కాలనీగా ప్రముఖంగా పిలువబడుచున్నది.

సదరు కాలనీకి వాల్మీకి (బోయ) సేవ సంఘం వారు కోరిన విధంగా
1) వాంబే కాలనీకి వాల్మీకి అంబేద్కర్ కాలనీగా నామకరణం చేయుటకు కౌన్సిల్ వారి నిర్ణయము కొరకు.
2) పాల ఫ్యాక్టరీ వద్ద ఉన్న మహర్షి వాల్మీకి భవనం ఏరియాకు "వాల్మీకి జంక్షన్" గా నామకరణం చేయుటపై కౌన్సిల్ వారి నిర్ణయము కొరకు.
3) ప్రభుత్వం వారి ఉత్తర్వులు G.O.Ms.No.18 (T&RB), తేది.18-2-2013 ప్రకారము చిట్టినగర్ సెంటర్ లో వాల్మీకి విగ్రహం ఏర్పాటు చేయుటకు ప్రతిపాదన ఆమోదించుటకు అవకాశము లేదు.

పై అంశములపై నిర్ణయం కొరకు కౌన్సిల్ వారి ముందుంచుచూ వ్రాయబడిన ఆఫీసు నోటు చదవటమైనది.
(Rc.G4-141646/19)

3/76- కౌన్సిల్ వారి తీర్మానము సెం.288, తేది.28-07-2007 నందు విజయవాడ నగరపాలక సంస్థలో ఈ దిగువ పంచాయితీలను విలీనమునకు ప్రతిపాదించబడినది. అందుపై కౌన్సిల్ వారు ఈ దిగువ తెల్పిన 15 పంచాయితీలను విలీనము చేసుకొనుటకు ఆమోదించుచు ప్రస్తుత పంచాయితీల కాలపరిమితి ముగిసిన పిదప పూర్తి స్థాయిలో విలీనము చేయుటకు తగు చర్యలు తీసికోవలసినదిగా తీర్మానించారు.

1) కానూరు 2) యనమలకుదురు 3) తాడిగడప 4) పోరంకి మరియు విజయవాడ రూరల్ మండలమునకు చెందిన గ్రామములు అనగా 5) నిడమానూరు 6) దోనె ఆత్కూరు 7) ఎనికేపాడు 8) ప్రసాదంపాడు 9) రామవరప్పాడు 10) పాతపాడు 11) ఫిర్యాది నైనవరం 12) అంబాపురం 13) జక్కంపూడి 14) గొల్లపూడి మరియు 15) నున్నలో కొంత భాగము.

కౌన్సిల్ తీర్మానము నెం.88, తేది.09-08-2017 నందు 47 గ్రామ పంచాయితీలను విజయవాడ నగరపాలక సంస్థలో విలీనము చేసి మహా విజయవాడ నగరపాలక సంస్థగా మార్పు చేయుటకు ఆమోదించినారు. అందుపై ది.10-11-2017 గల ఈ ఆఫీసు కార్యాలయము లేఖ నెం.G2-13856/81 నందు మొత్తము 51 గ్రామాల విలీనానికి మరియు 4 జోన్లుగా విభజించుటకు ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వమునకు పంపబడినవి మరియు ది.04-01-2019 ఈ ఆఫీసు కార్యాలయము లేఖ నెం.G2-13856/81 నందు పై గ్రామాల విలీనమునకు ప్రతిపాదనలు పంపవలసినదిగా జిల్లా కలెక్టర్ వారిని కోరడమైనది.

కమీషనరు గారి మౌఖిక ఆదేశాలనుసారముగా ఈ దిగువ తెలిపిన 36 గ్రామ పంచాయితీలను విజయవాడ నగరపాలక సంస్థలో విలీనము చేయుటకు ప్రతిపాదించటమైనది.

**A. విజయవాడ రూరల్ మండల పరిధి లోని గ్రామములు:**

1) గొల్లపూడి 2) రాయనపాడు 3) పైడూరి పాడు 4) జక్కంపూడి 5) షాబాద్ 6) వేమవరం 7) తాడేపల్లి 8) కొత్తూరు 9) అంబాపురం 10) ఫిర్యాది నైనవరం 11) పాతపాడు 12) నున్న 13) రామవరప్పాడు 14) ప్రసాదం పాడు 15) ఎనికేపాడు 16) నిడమానూరు (హామ్లేట్ – దోనే ఆత్కూరు) 17) గూడవల్లి.

**B. కంకిపాడు మండల పరిధి లోని గ్రామములు:**

1) గోసాల 2) కంకిపాడు 3) ఈడ్పుగల్లు 4) పునాదిపాడు 5) ఉప్పులూరు 6) వేల్పూరు.

**C. గన్నవరం మండల పరిధి లోని గ్రామములు:**

1) కేసరపల్లి (హామ్లెట్ – వెంకట నరసింహపురం) 2) అజ్జంపూడి 3) బుద్దవరం 4) అల్లాపురం 5) చిన్న అవుటుపల్లి 6) గన్నవరం 7) బాహు బలేంద్ర గూడెం 8) పురుషోత్తం పట్నం 9) సవారి గూడెం 10) జక్కుల నెక్కలం 11) సూరంపల్లి (హామ్లెట్ – రామచంద్రాపురం) 12) ముస్తాబాద (హామ్లెట్ పెదురు పావులూరు)

**పెనమలూరు మండల పరిధి లోని గ్రామములు:**

1) కానూరు 2) పోరంకి 3) తాడిగడప 4) యనమలకుదురు

**3) విజయవాడ అర్బన్ మండల పరిధిలోని గ్రామము** 1) విద్యాధరపురం పార్ట్

పైన తెలిపిన గ్రామములను విలీనము చేయుట వలన కమ్యూనిటీ ప్రాజెక్టులయినటువంటి హౌసింగ్, వాటర్ సప్లై, సీవేజ్ ట్రీట్ మెంటు ప్లాంట్లు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంటు, పార్కులు, అర్బన్ ఫారెస్ట్రీ / గ్రీన్ స్పేస్ వంటివి అభివృద్ధి చేయుటకు అవసరమైన స్థలములు విజయవాడ నగరపాలక సంస్థకు లభ్యమగుటయే కాక ఆయా గ్రామ

పంచాయితీలు ప్రణాళికాబద్ధముగా అభివృద్ధి చేయుటకు అవకాశము ఉన్నందున, పైన పేర్కొనబడిన 40 గ్రామ పంచాయితీలను విజయవాడ నగరపాలక సంస్థ నందు విలీనము చేసి మహా బెజవాడ నగరపాలక సంస్థగా చేయుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరుచూ వ్రాసిన ఆఫీసు సూచన చదవటమైనది.

(G2-13856/81)

4/77- విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యములో JnNURM-BSUP ప్రాజెక్ట్ క్రింద నిర్మించబడిన గృహసముదాయములలో అసంపూర్తి నిర్మాణములో వున్న 4,152 గృహములను పూర్తిగావించుటకు ప్రభుత్వ ఉత్తర్వులు GO.Ms.No.221, యం.ఎ&యు.డి.(యు.బి.యస్.) డిపార్టుమెంటు, తేది:29-08-2016 ప్రకారం రూ.100.00 కోట్లు హడ్కో వారి నుండి ఋణము పొందుటకు అనుమతించియున్న కౌన్సిలు వారి తీర్మానము నెం.95/444, తేది:25-11-2016 నందు చదవడమైనది.

సదరు తీర్మానముపై ప్రభుత్వము వారు తదుపరి జి.ఓ. ఆర్.టి. నెం.861, తేది:11-12-2017 యం.ఎ & యు.డి.(యు.బి.యస్.) డిపార్టుమెంటు వారి ఉత్తర్వుల నందు జక్కంపూడి, అజిత్ సింగ్ నగర్, కబేళా మరియు ఆర్.ఆర్. పేట ఏరియాలందు అసంపూర్తిగా వున్న 3136 జి+3 ప్యాట్రన్ నివాస గృహముల నిర్మాణములు పూర్తి చేయుటకు అగు అంచనాలు మొత్తము రూ.156.095 కోట్లు, హడ్కో సంస్థ యొక్క ఋణముపై వడ్డీ రేటు అధికముగా వున్నందున రూ.100.00 కోట్లు ఇతర ఆర్థిక సంస్థల నుండి ఋణముగా సమకూర్చుకొనుటకు మిగిలిన రూ.56.095 కోట్లు లబ్దిదారుల వాటా సొమ్ము నుండి సమకూర్చుకొనుటకు ఉత్తర్వులు జారీచేసి యున్నారు.

తదనుసారముగా, స్థానిక బ్యాంకులను సంప్రదించగా, తక్కువ వడ్డీ రేటును ఆఫర్ చేసిన M/s. స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, విజయవాడ వారి వద్ద 8.50% యం.సి.యల్.ఆర్. పై రూ.100.00 కోట్లు ఋణము పొందుటకు, యు.ఓ.నోట్ నెం.1937211/2/2018-(C&DM) తేది:13-11-2018 గల ఫైనాన్స్ (C&DM) డిపార్టుమెంటు ఉత్తర్వులు మరియు మెమో నెం.1861751/UBS/2018, తేది:12-11-2018 గల మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్మెంట్ డిపార్టుమెంటు ఉత్తర్వులు ఇచ్చుచూ ప్రభుత్వము తరుపున స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, విజయవాడ వారికి గ్యారంటీ ఇచ్చియున్నారు.

తదనుసారముగా స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, విజయవాడ వారు రూ.100.00 కోట్లు ఋణము మంజూరు చేసి ఇప్పటివరకు రూ.50.00 కోట్లు ఋణము విడుదల చేసియున్నారు. అగ్రిమెంట్ ప్రకారము నిర్మాణము పనులు తేది.31-05-2019 లోగా పూర్తి కావలసి యుండగా ఇసుక కొరత, నిధుల కొరత మొదలగు కారణముల వలన పని యొక్క గడువు తేది.30-11-2019 కు పొడిగింపబడినది.

స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, విజయవాడ వారి ఋణము అగ్రిమెంట్ ప్రకారము రీపేమెంట్ షెడ్యూల్ జూన్-2019 నుండి ప్రారంభము కావలసియుండగా, నిర్మాణము పనులు పొడిగించబడిన గడువు తేది ప్రకారము మరియు గడువు తేది ఇంకనూ పొడిగించవలసిన ఆవశ్యకత దృష్ట్యా ఇంకను మిగిలిన ఋణము సదుపాయము పొందుటకు రీపేమెంట్ షెడ్యూల్ కూడా రివైజ్ చేయవలసినదిగాను, మరియు రిజర్వ్ బ్యాంకు నిబంధనల ప్రకారము ఋణ గ్రహీతలు లీగల్ ఎన్టిటి ఐడెంటిఫైయర్ కోడ్ కు దరఖాస్తు చేసుకొనవలసినదిగాను, వీటికి అవసరమగు డాక్యుమెంట్స్ పొందుపరచటకు కమీషనరు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి ఆథరైజేషన్ దఖలు పరుచునట్లుగా కౌన్సిల్ వారి తీర్మానము పంపవలసినదిగా స్టేట్ బ్యాంక్ అఫ్ ఇండియా, విజయవాడ వారు తమ లేఖ నందు కోరియున్నారు.

కావున, JnNURM-BSUP హౌసింగ్ అసంపూర్తిగా వున్న నిర్మాణ పనులు కొరకు ఇంకను మిగిలియున్న ఋణ సదుపాయము రూ.50.00 కోట్లు వినియోగించుటకు వీలుగా లీగల్ ఎన్టిటి ఐడెంటిఫైయర్ కోడ్ కు దరఖాస్తు చేసుకొనుటకు మరియు రీపేమెంట్ షెడ్యూల్ జూన్-2019 బదులుగా జూన్-2020కి రివైజ్ చేయుటకు, అందుకు అవసరమగు డాక్యుమెంట్స్ కమీషనరు, విజయవాడ నగరపాలక సంస్థ వారికి ఆథరైజేషన్ దఖలు పరుచుటకు మరియు రివైజడ్ రీపేమెంట్ షెడ్యూల్ ప్రకారము ప్రభుత్వ గ్యారంటీని పొడిగించవలసినదిగా ప్రభుత్వము వారిని కోరుటకు విషయము కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(ఆర్.సి. నెం.ఇ12-144810/2017)

5/78- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ప్రధాన రహదారులు మరియు అంతర్గత రహదారులు చాలా వరకు UGD పైపు లైన్లు మరియు మంచినీటి పైపు లైన్లు మరమ్మత్తులు చేయటం వలన అక్కడక్కడ గుంటలు ఏర్పడి నీరు నిల్వ ఉండి పై రహదారులు దెబ్బతిని ఉన్నందువలన పాదచారులకు మరియు వాహనదారులకు అసౌకర్యము కలుగుచున్నది. ఇందుకుగాను ప్రధాన రహదారులను మరియు అంతర్గత రహదారుల గుంటలు మరమ్మత్తులు చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

కావున విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల రహదారులు మరియు అంతర్గత రహదారులు మరమ్మత్తులు చేయటానికి అంచనాలను తయారు చేయుట జరిగినది. ఈ పనులకు అగు వ్యయము విజయవాడ నగరపాలక సంస్థ జనరల్ నిధుల నుండి చేపట్టుటకు ప్రతిపాదనలను కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచటమైనది.

| Sl.No. | Name of the Work | Est. Amount in Rs. |
|---|---|---|
| 1 | Providing B.T.Patch work to Pot Holes of various B.T.Roads through Pot hole Machine (Jet pacher) to VMC.<br>(Rc.EE-3/138484/2019) | 1,95,46,000.00 |

పైన తెలిపిన అంచనాలను ఆమోదము కోరుచూ వ్రాసిన ప్రియాంబులును కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.EE-3/138484/2019)

సెక్రటరీ,

విజయవాడ నగరపాలక సంస్థ.

టు:

ప్రత్యేక అధికారి, నగరపాలక సంస్థ, విజయవాడ మరియు

జిల్లా కలెక్టరు, కృష్ణా వారికి.

నకలు: అందరు అధికారులకు,

,, కమీషనరు గారి టేబుల్ నకు,

,, నోటీసు బోర్డునకు.

పుర పరిపాలనా శాఖ

నుండి:
శ్రీ జి.చంద్రయ్య, బి.ఏ.,
సెక్రటరీ.
విజయవాడ నగరపాలక సంస్థ,
విజయవాడ.

టు:
మహారాజశ్రీ ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టర్,
కృష్ణా.

తేది.17-12-2019

ఆర్యా / ఆర్యాణి,

విషయము: సమావేశములు – కౌన్సిల్ సాధారణ సమావేశములు – తీర్మానములు – పంపుట – గురించి.

***

ది.17-12-2019 మంగళవారం సాయంత్రం గం.04-30 ని.లకు జరిగిన కౌన్సిల్ సాధారణ సమావేశపు తీర్మానములు పంపడమైనది.

భవదీయ,

సెక్రటరీ.

నకలు: అందరు అధికారులకు మరియు
అందరు సూపరింటెండెంటులకు.
నకలు: కమీషనరు గారి టేబుల్ నకు.

ది.17-12-2019 మంగళవారం సాయంత్రం గం.04-30 ని.లకు జరిగిన
కౌన్సిల్ వారి సమావేశపు తీర్మానములు

| | |
|---|---|
| 1/74 | ఆమోదించడమైనది. |
| 2/75 | అంశము (1) ఆమోదించడమైనది. |
| 3/76 | ఆమోదించడమైనది. |
| 4/77 | ఆమోదించడమైనది. |
| 5/78 | ఆమోదించడమైనది. |

సం./-ఎ.ఎండి.ఇంతియాజ్,
ప్రత్యేక అధికారి,
నగరపాలక సంస్థ, విజయవాడ
మరియు జిల్లా కలెక్టర్, కృష్ణా.

// నకలు //

సెక్రటరీ,
విజయవాడ నగరపాలక సంస్థ.